# కథావేదిక

**మంచి కథల్ని మళ్ళీ మళ్ళీ చదువుకోవడం కోసం కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం.**

''కాముడూ.. ఓయ్ కాముడూ.. నాకు ఆఫీసుకి టైమైపోతోంది. త్వరగా వడ్డించేసేయ్. ఆకలి దంచేస్తోంది..'' అన్నాడు అప్పారావు నీట్‌గా తయారై టేబుల్ దగ్గరకొస్తూ.

''మీల్స్ రెడీసార్. మీదే ఆలస్యం.'' అతని స్వరస్థాయికి ఏమాత్రం తగ్గకుండా, వంటింట్లోంచే తనూ ఓ పొలికేక పెట్టింది కామేశ్వరి.

అప్పారావు కుర్చీలో కూలబడేసరికే, టేబుల్‌మీద కంచంపెట్టి కూర వేసేసింది కామేశ్వరి.


''ఏమిటిది? తోటకూరా!'' కంచంలో వడ్డించిన ఆకుపచ్చని ఐటమ్‌ని చూస్తూ అడిగాడు అప్పారావు సందేహంగా.

''కాదండీ! దీన్ని 'కొండపిండి' కూర అంటారు.'' అనుమాన నివృత్తిగావించింది కామేశ్వరి.

''అదేంకూర!'' అడిగాడు అప్పారావుఆశ్చర్యపోతూ.

## మంత్రోపదేశం

– కె.కె. భాగ్యశ్రీ





## ఆవు

అందరూ తన పేరు మరీ పురాతనంగా ఉందంటూంటే.. తెగ ఫీలయిపోయిన సుబ్బారావు కాస్త మోడర్న్‌గా ఉండాలని తన పేరుని 'ఎస్సార్ ఆవ్' అని మార్చేసుకున్నాడు.

ఒకరోజ స్కూలు నుండి అప్పుడే వచ్చిన పింకీ-

''డాడీ.. ఈరోజు యూనిట్ టెస్ట్‌లో నీ మీద వ్యాసం రాయమన్నారు.'' అన్నాడు సంభరంగా.

''నామీద.. వ్యాసమా?'' అని సుబ్బారావ్ ఆశ్చర్యపోతూంటే..

''అవును మరి ఆవంటే నువ్వేగా?'' అన్నాడు పింకీ.

- **జి.వి.ఎస్.నాగేశ్వరరావు** (విశాఖపట్నం)

## పిసినారి

పిసినారి పాపయ్య రెండు లాటరీ టిక్కెట్లు కొన్నాడు. ఒకదానికి బంపర్ ప్రైజు 10 లక్షలు తగిలింది. అయినా విచారంగా వుండటం చూసి ''ఏం పాపయ్యా, ఏమయింది నీకు?'' అనడిగాడు మిత్రుడు.

''ఒకటే టిక్కెట్టు కొని వుండాల్సింది. అనవసరంగా రెండోదానికి పది రూపాయలు తగలేసాను.'' అన్నాడు పాపయ్య.

## నమ్మకం

చాలా సంవత్సరాల తర్వాత రైల్లో ఎదురుపడిన మిత్రుడ్ని అడిగాడు లంబు- ''అరే నువ్వు బ్రతికే వున్నావా, నాకు నమ్మబుద్ధి కావటంలేదు!''


''ఏం, ఎందుకని?''

''నువు పోయావని సింహాచలం చెప్పాడు.''

''అరే నీ ఎదురుగానే వున్నాను కదా?''

''నువ్వేమయినా చెప్పు, నీకన్నా సింహాచలం మాటమీదే నాకు నమ్మకం ఎక్కువ.''

- **పి.స్వరాజ్యలక్ష్మి** (హంపసాగర)




అతను పుట్టి బుద్ధెరిగాక ఆ కూర పేరు వినడం అదే ప్రథమం. పట్నంలోనే పుట్టి, పెరగడం నుండి ఇదివరలో అతనాకూర పేరు వినలేదు.

''ఇది కూడా ఒకరకం ఆకు కూరేనండీ.. మా ఊళ్లో పుష్కలంగా దొరుకుతుంది ఎక్కడపడితే అక్కడ. మొన్నామధ్య మా ఊరు వెళ్లానా.. అక్కడ మా మేనత్త చెప్పింది- మగవాళ్లకు ఈ కూర వండి పెడితే ఎంతో మంచిదట. కిడ్నీలలోనూ.. బ్లాడర్‌లోనూ రాళ్లు చేరవట. ఎంతో ధాతుపుష్టి కూడానట.'' చివరి మాటలను గొంతు తగ్గించి, ఎంతో రహస్యంగా చెప్పింది కామేశ్వరి.

''అవునుగాని కాముడూ.. ఈ మహాపట్నంలో ఈ కూరని నువ్వెక్కడ సంపాదించావూ!'' భార్యకి తన మీదున్న శ్రద్ధకి, ప్రేమానురాగాలకీ వీరలెవెల్లో ముగ్ధుడైపోతూ అడిగాడు అప్పారావు.

అతని ప్రశంసాపూర్వకమైన చూపులకు సిగ్గుతో, అరవై వంకర్లు తిరిగిపోతూ అంది కామేశ్వరి, ''మనకు రోజూ కూరలిచ్చే అమ్మాయితో చెప్పాను- ఈకూర దొరికితే కాస్త తెచ్చిపెట్టమనీ.''

''నిజ్జంగా కాముడికి తనమీదెంత ఇంట్రస్టు. తన ఆరోగ్యం కోసం ఎంతగా ఇదైపోతోంది! ఇలాంటి భార్య దొరకడం నిజంగా తన పూర్వజన్మ సుకృతం.'' గర్వంతో అప్పారావు ఛాతీ అంగుళం పెరిగింది.

ఆకూర కూడా నోటికి రుచిగానే తగిలింది. ఆబగా, ఆత్రంగా వండిన కూరనంతా లాగించేశాడు అప్పారావు.

భీముడిటైపులో కంచాన్ని ఖాళీచేసిన పతిదేముడిని మురిపెంగా చూసుకొంది కామేశ్వరి.

ఆమర్నాడు కూడా టేబుల్‌మీద అదే కూర దర్శనమిచ్చింది. మరింతగా ఉబ్బితబ్బిబ్బయ్యాడు అప్పారావు.

తన ఆరోగ్యం పట్ల కామేశ్వరి కనబరుస్తున్న ఆసక్తిని వేనోళ్ల కీర్తించాడు.

అయితే.. మర్నాడు.. ఆ మర్నాడు.. ఆపై మర్నాడు.. ఇలా డే బై డే.. రోజూ.. కామేశ్వరి ఉన్న వంటకాలన్నీ చేయడం మానేసి కేవలం.. ఒక్క 'కొండపిండి' కూరని మాత్రం రకరకాలుగా వండి, వడ్డించడం మొదలెట్టింది.

మొదటి రెండ్రోజులు పిచ్చిపిచ్చిగా ఆకూరను తిన్న అప్పారావుకి.. రాను రాను తిండంటేనే విరక్తి కలగసాగింది. వెధవ కూర తిని తినీ ముఖం మొత్తింది.

అసలు.. అన్నం పళ్లెం ముందుకు రావాలంటేనే పారెత్తిపోతున్నాడు. కామేశ్వరి చూడకుండా అన్నాన్నంతటినీ అవతల పారబోసేస్తున్నాడు.

నిండుగా, కొండలా, తొణకని కుండలా ఉండే అతగాడు, పుల్లలూడిపోయిన కొంచచీపురులా నీరసంగా తయారయ్యాడు.

కానీ.. కామేశ్వరికి మాత్రం కొండపిండి కూరను, రకరకాల పద్ధతుల్లో తయారుచేయడం కొట్టిన పిండయిపోయింది. ఆసరికీ, కామేశ్వరికి రెండు మూడుసార్లు నచ్చచెప్పి చూశాడు-

''ఆకూర తన ఒంటికి సరిపడలేదనీ.. అందుకే తనిలా పుల్లలా తయారయ్యానని, అందుకే.. ఒకవేళ ఆ కూరే వండిపెట్టినా దాన్తో కాంబినేషన్‌గా ఏ పచ్చడో.. పప్పుపులుసో చేసి తగలేయమని'' మొరపెట్టుకున్నాడు అర్ధాంగి ముందర. దాన్తో కామేశ్వరి కోపంగా కళ్లెర్రచేసింది. భర్త క్షేమాన్ని సదా ఆకాంక్షించే తన పాతివ్రత్యాన్ని శంకించినందుకు ముఖం వాచేలా చీవాట్లు పెట్టింది అప్పారావుకి.

''మొదట ఒంటికి పడనట్లుగానే అనిపిస్తుంది. పోను పోను అదే అలవాటయ్యి ఆరోగ్యం భేషుగ్గా ఉంటుంది. హోమియోపతి మందు వాడిన వాళ్లని చూడండీ.. మొదట ఉన్న రోగం అంతా బయటకు వచ్చేసి.. ఆ తరువాత నయమౌతుంది. ఇదీ అంతే..'' అంటూ సింపుల్‌గా తేల్చి చెప్పేసింది కామేశ్వరి.

అంతే.. కామేశ్వరిని వారించే ప్రయత్నం ఆ తరువాత మరిచేసే సాహసానికి పూనుకోలేదు అప్పారావు.

అలాగని ఇంట్లో తిండి తినలేక, రోజూ హోటల్లో తినడం ప్రారంభించాడు. ఇంటి తిండి కుదరక, హోటల్ తిండి పడక.. క్షీణించి.. కృంగి కృశించి.. శుష్కించి, బక్కచిక్కిన ఏనుగులా తయారైన అప్పారావుని చూసి ఆఫీసులో అందరూ ఆశ్చర్యపోసాగారు.

అంతగా నీరసించిపోవడానికి గల కారణం ఏమిటోనని తెగ ఆలోచించేశారు.

ఒకరి చెవులొకరు అప్పడాల్లా కొరికేసుకున్న తరువాత అందరూ కలిసి అతనికి ఏ ఎయిడ్స్ రోగమో సోకి ఉంటుందన్న ఏకాభిప్రాయానికి వచ్చేశారు.

కొందరైతే తమ అనుమానాన్ని నివృత్తి చేసుకునేందుకు అప్పారావు ముఖాన్నే ఈ సంగతి అడిగేస్తున్నారు కూడా. 'మొగుడు కొట్టినందుకు కాదు.. తోడికోడలు నవ్విందని' ఏడ్చిందట వెనకటికెవతో.

అలాగే.. అప్పారావుకి కూడా ఇంట్లో భార్య పెడ్తున్న గడ్డిని తినలేకపోవడంకన్నా, ఆఫీసు స్టాఫ్ వేధింపులను తట్టుకోలేకపోవడమే ఎక్కువ ఆవేదనని కలుగజేసింది.

దీనికి పరిష్కార మార్గం ఏమిటో, ఎంతగా బుర్ర పగలకొట్టుకొని ఆలోచించినా అతనికి తట్టలేదు.

అటువంటి ఆపత్సమయంలో, వెదకబోయిన తీగ కాలికి చుట్టుకున్నట్లుగా, ఆడబోయిన తీర్థం ఎదురైనట్లుగా, అతని బాల్యస్నేహితుడు తిలకారావు ఆ ఊరు వచ్చాడు ట్రాన్స్‌ఫర్ మీద.

అతని సమక్షంలో, భోజన విషయంలో అనుభవిస్తున్న అష్టకష్టాలన్నింటినీ ఏకరువు పెట్టుకున్నాడు అప్పారావు ఏకధాటిగా.

తిలకారావు అతను చెప్పినదంతా శ్రద్ధగా విని, అతన్ని ఓదార్చాడు. ఇటువంటి సమస్యకి అంతవేగంగా సొల్యూషన్ దొరకదనీ.. ఆలోచించి పరిష్కార మార్గం కనుక్కోవాలనీ ఊరడించాడప్పారావుని.

అంతదాకా అప్పారావు కడుపు కాల్చుకోనవసరం లేకుండా, రోజూ రెండు పూటలా తనింట్లోనే కాఫీ, ఫలహారాలూ, భోజనాది కార్యక్రమాలూ కానివ్వవచ్చునని సెలవిచ్చాడు తిలకారావు.

తిలకారావిచ్చిన, అభయంతో అప్పటికి ఉపశమించింది అప్పారావులో కలిగిన ఆందోళన.

అది మొదలుకొని రోజూ తిలకారావింట్లో పీకల్దాకా మెక్కేవాడు అప్పారావు. దాన్తో అప్పారావు శరీరం పూర్వపు వైభవాన్ని సంతరించుకుంది తిరిగి. ఎంచక్కా బుగ్గలు బూరెల్లా పొంగాయి. ముఖం నిగనిగమెరిసే ఇత్తడి తపేళాలా పచ్చగా మెరవసాగింది.

శరీరంలో శక్తి పుంజుకొని, క్రొత్త ఉత్సాహం పరవళ్లు త్రొక్కసాగింది. అప్పారావులో ఇలా గ్లామర్ అధికమవడానికి కారణం, తను అతనికి వండిపెట్టే ఆ 'కొండపిండి కూరే' నన్న అపోహకి గురైన కామేశ్వరి రెట్టించిన ఉల్లాసంతో, తన ప్రావీణ్యాన్ని మరింత మెరుగుపరచుకుంది ఆ కూరను వండటంలో.

దాన్తో కూర, పులుసు, పప్పు, పచ్చడి.. ఇలా రకరకాల వెరైటీలను ఎడంచేత్తో చేసిపారేస్తోందవలీలగా.

ఇక ఎల్లకాలమూ స్నేహితుడి ఇంటిమీద పడి మేయడానికి అప్పారావు మనస్సంగీకరించలేదు. అలాగని.. కామేశ్వరి క్రమం తప్పక పెట్టే ఆ పచ్చగడ్డి తినడానికి అతడు సిద్ధంగా కూడా లేడు. అందుకే.. ప్రాణమిత్రుడు తిలకారావుని ఏదో దారి చూడమని తొందరచేశాడు.

తిలకారావు ఎంతో ఆలోచించగా.. చించగా ఓ బ్రహ్మాండమైన ఐడియా తట్టిందతని బుర్రకి. అది వెంటనే అప్పారావు చెవిలో ఊదేసి, మంత్రోపదేశం గావించాడు. అది విన్న వెంటనే అప్పారావు ఆనందం పట్టలేక 'య్యాహూ' అంటూ ఎగిరి గంతేశాడు.

• • •

''ఏమండీ.. ఏవండీ.. ఏంటీ! అంత దీర్ఘంగా ఆలోచిస్తున్నారూ?'' తన బారెడు జడని గుండెల మీదుగా పడేటట్లుగా, వయ్యారంగా ముందుకు వేసుకుంటూ ప్రశ్నించింది కామేశ్వరి భర్తను. సమాధానమీయకుండా తనలో తనే ముసిముసిగా నవ్వుకున్నాడు అప్పారావు.

''ఏమిటాలోచిస్తున్నారంటే ఉలుకు పలుకు లేకుండా మీలో మీరు నవ్వుకోడమేంటి? పిచ్చివారిలా!'' గర్జించింది కామేశ్వరి.

''ఇందాకా.. ఇందాకా.. నేను అలా వీధిలో నడిచి వెళ్తూంటే, ఆ చివరింటి సీతాలక్ష్మి లేదూ..'' నసిగాడు అప్పారావు.

''సీతాలక్ష్మంటే ఎర్రగా, నాజూగ్గా పెద్దజడతో ఉంటుంది ఆ అమ్మాయేనా!''

అవునన్నట్లు బుర్ర గంగిరెద్దులా ఆడించాడు అప్పారావు.

''అయితే.. అయితే ఏమంటారు మీరింతకీ!'' అసహనంగా నుదురు చిట్లిస్తూ అడిగింది కామేశ్వరి.

''ఆవిడ.. ఆవిడ నన్ను దగ్గరకు పిలిచి 'అప్పారావుగారూ! అప్పారావుగారూ! మీరీమధ్య ఒళ్లు చేసి, గుండ్రంగా సిమ్లా యాపిల్‌లా ముద్దొస్తున్నారు. మీరింత హ్యాండ్‌సమ్‌గా తయారవడానికి వెనకున్న సౌందర్య రహస్యం ఏమిటో కాస్త చెప్తారా!' అని అడిగింది.'' రియాక్షన్ కోసం కామేశ్వరి ముఖంలోకి చూస్తూ అన్నాడు అప్పారావు.


అంతే.. కామేశ్వరి ముఖం ఎర్రబడింది. సీతాలక్ష్మి లాంటి పెళ్లికాని, అందాలబొమ్మ, తన భర్తను పట్టుకొని అలా పొగడడం ఆమెకు నచ్చలేదని ధుమధుమలాడే కామేశ్వరి వదనమే తెలియజెప్పింది.

''హు..'' అని నిరసనగా మూతి విరిచింది ''దానికి మీరేమన్నారూ.'' కామేశ్వరి గొంతులో అసూయ మెరమెర లాడింది.

అది గమనించిన అప్పారావు నవ్వుకున్నాడు గుంభనంగా.

''ట్రింగ్.. ట్రింగ్.. నాఈ అందం వెనక ఉన్న శ్రమంతా మా ఆవిడదే. ఈ క్రెడిట్ అంతా ఆవిడకే దక్కాలి. నా శరీర సౌందర్యం ఇనుమడించడానికి గల కారణం, ఆవిడ నాకు తగు విధంగా భోజనం పెట్టడమే. రోజూ నా శ్రీమతి 'కొండపిండి' కూరను రకరకాలుగా వండి నా చేత తినిపిస్తోంది. కాబట్టి నా బ్యూటీ సీక్రెట్ మా ఆవిడ తయారు చేసే కొండపిండి కూర తినడం మాత్రమే. మీరు కూడా నాలా

## పాదాల పోటీ



ఆస్ట్రేలియాలో ఇంటర్నేషనల్ బ్యూటిఫుల్ లెగ్ షో అనే పాదాల పోటీ జరుగుతుంది. ప్రపంచంలోని అన్నిదేశాల నుండి అందమైన కాళ్ళు, పాదాలుగల సుందరీమణులు ఈ పోటీలో పాల్గొంటారు. ఈ పోటీలో పాల్గొనే సుందరాంగులు తమ కాళ్ళను తప్ప మరే శరీర భాగాన్ని ప్రదర్శించటానికి అనుమతి వుండదు. పోటీలో పాల్గొనే యువతులకు కాళ్ళు తప్ప మరేభాగం కనిపించకుండా వుండటం కోసం నల్లని వస్త్రంతో కప్పివేస్తారు. ఇందుకు కారణం న్యాయ నిర్ణేతలు ముఖ వర్చస్సు చూసి కాళ్ళ సంగతి మర్చిపోయి న్యాయ నిర్ణయాల్లో తేడా చూపిస్తారేమోనన్న ఉద్దేశ్యంతో అలా చేస్తారు. అలా ప్రపంచ అందమైన కాళ్ళు, పాదాలుగల రాణిని నిర్ణయించటం జరుగుతుంది.

## మద్యం నైవేద్యం


ఉజ్జయినీ నగరం సమీపంలో కాళీబరా అనే నది ఒడ్డున కాలభైరవ ఆలయం వుంది. కాలభైరవస్వామికి విస్కీ, బ్రాందీ, సారా మొదలగు మత్తు పానీయాలయిన మద్యంను నైవేద్యంగా అర్పించటం ఆచారం. అందువలన ఇక్కడ ప్రతిదినమూ కొన్నివేల మత్తుపానీయాల సీసాలు ఆ దేవునికి అర్పించటం జరుగుతుంది. అక్కడున్న అర్చకులు ఆ మందు సీసాలలోని కొంచెం మందును కాలభైరవుని నోట్లో పోసి మిగిలినది ప్రసాదంగా భక్తులకు ఇస్తారు.

-శ్రీకొండ

## బల(పళ్ల)శాలి

మలేషియాలో రాధాకృష్ణన్ అనే బలశాలి వున్నాడు. అనేకమంది చూస్తూ వుండగా ఓ రైల్వేకోచ్‌ను 8.37 మీటర్లదూరం తన పళ్లతో ఈడ్చుకువెళ్లాడు 37 మీటర్ల దూరం! ఆ కోచ్ బరువు 37.35 టన్నులు. 16 ఏనుగుల బరువుతో సమానం. మలేషియా మొత్తం మీద తానే బలవంతుణ్ణని, తన పళ్లు మహా గట్టివని ఎలుగెత్తి చాటాడు రాధాకృష్ణన్. అతని బలమైన పళ్లను టూత్ పేస్ట్ కంపెనీల వారు ఉపయోగించుకోక మానరు!

- కొడిమెల



## రంభ ఎక్కడ?




అదేమిటో ఈమధ్యకాలంలో రంభ కనుమరుగైపోతోంది. రంభ నటించే సినిమాలు ఏమున్నాయి చెప్మా? అని ఆలోచించాల్సి వస్తోంది. తెలుగుకన్నా అరవమే బెటరని అక్కడ ట్రై చేస్తోందిట రంభ. అన్నట్లు రంభకు కుక్కపిల్లల్ని పెంచడమంటే బోల్డు సరదానట. (ఆవిడే ఈ విషయం స్వయంగా చెప్పుకొచ్చింది) వాళ్లింట్లో పమేరియన్, జర్మన్ షెఫర్డ్, అల్సేషియన్ డాగ్స్ ఉన్నాయట. ఒక్కొక్కరిది ఒక్కో సరదా. ఏం చేస్తాం! ప్రస్తుతం అవే మంచి కాలక్షేపం కాబోలు.

-విరజ

## హీరో చలపతిరావు

సినిమాల్లోని చాలామంది విలన్లు నిజ జీవితంలో హీరోలు అంటే నమ్మకపోవచ్చు. ఎక్కువగా విలన్ వేషాలు వేసే చలపతిరావు నిజ జీవితంలో హీరోగా ప్రవర్తించిన ఒక సంఘటన గురించి తెలుసుకుందాం. చలపతిరావు షూటింగ్ కోసం రాజమండ్రి వెళ్తున్నప్పుడు ట్రైన్‌లో తన బోగీలోనే ముగ్గురు కుర్రాళ్ళు తన ఎదురుగా కూర్చున్న అమ్మాయిలను ఏడిపిస్తూ అసభ్యంగా మాట్లాడుతున్నారు. ఇంకేముంది చలపతిరావు హీరోగా మారిపోయి వాళ్లతో ఫైటింగ్ చేసి వాళ్ళను కొట్టడమే కాకుండా రైల్వే పోలీసులకు పట్టించాడు.

-యస్. శివానంద్




అందంగా అవ్వాలంటే 'కొండపిండికూర'ను తప్పక తినండి.'' ట్రింగ్.. ట్రింగ్.. అడ్వర్‌టైజ్‌మెంట్‌లను అనుకరిస్తూ చెప్పాడు అప్పారావు.

భర్త తనను అంతలా ఆకాశానికి ఎత్తేయడంతో కామేశ్వరిలో అంతులేని ఆనందం ఉద్భవించింది. ఉబ్బి తబ్బిబ్బయ్యింది.

అయితే.. ఆ ఆనందంలో అపశృతిలా పరాయిస్త్రీ తన భర్త అందాన్నీ అంతగా మెచ్చుకున్న వైనం ఆమెకు మింగుడు పడకుండా ఉంది.

ఇలా రోజూ అప్పారావు తన భార్యతో వెనకింటి వెంకటలక్ష్మి ఐ లవ్యూ అందనో, పొరుగింటి పేరిందేవి మైనే తుమ్‌సే ప్యార్‌కియా అని వెంటబడిందనో, ప్రక్కవీధిలో పంకజాక్షి లేచిపోదామా అని అడిగిందనో చెప్తూ వచ్చాడు.

అలా అందరు ఆడవాళ్లమీదా భార్యకు లేనిపోనివి చెప్పవలసి వచ్చినపుడల్లా ఆ పతివ్రతామతల్లుల్ని మనసులోనే క్షమార్పణ కోరుకొనేవాడు అప్పారావు.

వీళ్లందరితోనూ తన అందం వెనకున్న అసలు రహస్యం కొండపిండికూర మాత్రమేనని చెప్పానని భార్యముందర ఉటంకించేవాడు అతను.

మొదట్లో ఈరకమైన మెచ్చుకోళ్లు కామేశ్వరిని ఆనందపరిచినా రానురాను విసిగించసాగాయి. అంత అప్పారావు వెనక పడడానికి కారణం అతనంత అందంగా, మన్మధుడిలా తయారవడమేనన్న సత్యాన్ని గ్రహించింది.

భర్తలో గ్లామర్ తగ్గినా ఫరవాలేదుగాని, అతను మాత్రం తనకే దక్కి తీరాలని యోచించింది తీవ్రంగా ఆమె.

తత్ఫలితంగా.. అప్పారావుకి పెట్టే భోజనంలో ఆ కూర తప్పించి మిగిలినవి వండిపెట్టడం మొదలెట్టింది.

ఆర్డర్ తప్పకుండా రోజూ దర్శనమిచ్చే ఆకూర కంచంలో కానరాకపోవడంతో, తన పాచిక పారిందని సంతోషించాడు అప్పారావు.

ఓరోజు కామేశ్వరి నడిగాడు.. ''కాముడూ.. ఏంటీ ఈమధ్య అదేదీ.. ఆ.. అదే ఆ కొండపిండి కూర. దాన్నెందుకు చేయడం మానేశావు. ఏం కూరలమ్మ తేవడం లేదా?''

అంతదాకా ప్రసన్నంగా ఉన్న కామేశ్వరి ముఖం, ఆ ప్రసక్తి తేవడంతో పేలగింజలా వేగిపోయింది.

''ఆ వెధవకూర గురించి నాదగ్గర ఎత్తద్దు.''

తూటాలా దూసుకొచ్చింది ఆమాట కామేశ్వరి నోటంట.

''అదికాదు కాముడూ.. అది నా ఆరోగ్యాన్నెంతగానో పరిరక్షించిందనీ, నా బాడీ పెరగడానికి దోహదపడిందనీ నీకు తెలుసుకదా! మరెందుకు చేయడం మానేశావూ!'' సాగదీసి అడిగాడు అప్పారావు.

''అందుకే మానేశాను! ఇప్పుడు మీరు బాడీ పెంచుకొని, 'బాడీ బిల్డర్'లా ప్రదర్శనలివ్వనక్కర్లేదని నాకనిపించింది. అంతే.. ఇంకెప్పుడూ ఆ దరిద్రగొట్టు కూర విషయం నాముందర ప్రస్తావించకండి.. ఏం అర్థమైందా?'' మహంకాళిలా హుంకరించింది కామేశ్వరి.

ఆమె అంతలా కసిరినా అప్పారావుకెంతో హాయిగా అనిపించింది. ఇక ముందు రోజూ అదే కూర తినవలసిన అగత్యం తప్పిపోయిందన్న విషయం అర్థమైన అప్పారావు తన ఎనభై కిలోల బరువున్న శరీరం దూదిపింజలా గాలిలో తేలిపోతున్నంత హ్యాపీగా ఫీలయ్యాడు.

ఆనాడు మిత్రుడు తిలకారావు తన చెవిలో ఊదిన 'మంత్రోపదేశాన్ని' మరోమారు మననం చేసుకున్నాడు.

''చూడు బ్రదర్! ఈ ఆడాళ్లున్నారే.. అస్సలు అర్థంకారు. ఎంతో ఖరీదుపెట్టి తాము కొనుక్కున్న చీరలు, నగలు, స్టీలుసామాన్లు వగైరా వగైరాలన్నీ సాటి స్త్రీల ముందర ఎగ్జిబిట్ చేసి వారి ప్రశంసలు పొందుదామని కుతూహలపడతారు. ఉవ్విళ్లూరుతారు.

కాని.. వేలకి వేలుపోసి కొనుక్కున్న ప్రాణనాధుడ్ని మాత్రం పరాయి స్త్రీలకంట పడనీయకుండా జాగ్రత్తపడతారు. తమ భర్త తమకు మాత్రమే చెందాలని ఆరాటపడతారు.

నువ్వారూట్లో ప్రొసీడైపో. మీవీధిలోనేగాక చుట్టు ప్రక్కల వీధుల్లో ఆడాళ్లందరూ నీ వెనక పడుతున్నట్లు, దానికి కారణం నీ శ్రీమతి చేసిపెడ్తున్న ఆ 'కొండపిండి కూర' తాలూకు మహత్యమేనని నువ్వు చెప్పుకు తిరుగుతున్నట్లు బూస్టింగ్స్ ఇచ్చి, మీ ఆవిడ దగ్గర కుచ్చుటప్పాలు కొట్టు. 'నామొగుడు నాకే సొంతం' అన్న లెవెల్లో ఆవిడ ఆలోచించి, నువ్వు చిక్కి సగమైనా బాధపడదుకాని, నువ్వు పూర్తిగా తనకే దక్కాలని ఇకమీద చచ్చినా నీకు వండిపెట్టదు.

ఈ సలహా ఫాలో అయిపో.. ఈ తిలకారావు తడాఖా ఏంటో నీకే అర్థమైపోతుంది'' అంటూ ముని పుంగవుడిలా బోధ చేసిన తిలకారావు కళ్లల్లో మెదిలాడు అప్పారావుకి.

'మొత్తానికి అతగాడు చేసిన 'మంత్రోపదేశం' యమ పవర్‌ఫుల్‌గా పనిచేసి తన ఇక్కట్లను దూరం చేసింది. థాంక్యూ తిలకారావ్' గుండెలమీద చేతులేసుకుని నిశ్చింతగా నిద్రపోయాడు అప్పారావు.

★